# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 518 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, మంగళవారం.18 .11.2025 పేజీలు : 6 వెల : రూ.4


## రాబోవు రెండు రోజుల్లో మరింత చలి తీవ్రత పెరిగే అవకాశం, తగు జాగ్రత్తలు తీసుకోవాలి : నివాస్ న్యూస్ చానెల్ చైర్మెన్ డా.ప్రకాశ్ జాదవ్

నివాస్ న్యూస్ ఖమ్మం

తెలంగాణ వ్యాప్తంగా చలితీవ్రత పెరిగి ఎముకలు కొరికే స్థాయికి చేరుకుంది. తెల్లవారుజామున చోటుచేసుకుంటున్న భారీ పొగమంచు,శీతల గాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నివాస్ న్యూస్ చానెల్ చైర్మెన్ డా.ప్రకాశ్ జాదవ్ కోరారు. రాబోవు రెండు రోజుల్లో మరింత చలి తీవ్రత పెరిగే అవకాశముందని భారత వాతావరణ శాఖ రాష్ట్రానికి కీలక హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.






## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875








## డిసెంబర్ రెండవ వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 17

డిసెంబర్ 1వ తేదీ నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు ప్రజాపాలన విజయోత్సవాలు జరపాలని నిర్ణయించిన కేబినెట్ దీంతో డిసెంబర్ రెండవ వారంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలనే యోచనలో తెలంగాణ ప్రభుత్వం.

## గట్టమ్మ గుడి సమీపంలో 45 లక్షలతో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క.





ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 17

ములుగు అభివృద్ధి ప్రదాత. సమ్మక్క సారలమ్మల వారసురాలు, కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క, ములుగు జిల్లా అభివృద్ధి కోసం ఇప్పటికే 1100 కోట్ల తో పలు ప్రాంతాలను అభివృద్ధి పరుస్తూ... ములుగు జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తున్నారు. మేడారం జాతర సమీపిస్తున్న తరుణంలో మంత్రి సీతక్క ఈరోజు మేడారం, గట్టమ్మ గుడి తదితర ప్రాంతాలను సందర్శించారు. తదనంతరం గట్టమ్మ గుడి సమీపంలో 45 లక్షల విలువ గల బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి సీతక్క, మాట్లాడుతూ గట్టమ్మ గుడి వద్ద బ్రిడ్జి నిర్మాణం కోసం శంకుస్థాపన చేశామని, రాబోయే రోజుల్లో గట్టమ్మ గుడి ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. మేడారం పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. మంత్రి సీతక్క ఇంతకు మునుపు చెప్పిన విధంగానే అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తే సంబంధిత వ్యవస్థపై చర్యలు తప్ప వన్న విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ములుగు జిల్లా అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మంత్రి సీతక్క, పర్యటనలో భాగంగా డిస్టిక్ మెజిస్ట్రేట్ దివాకర్ టీఎస్, జిల్లా అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు మరియు శీతక్క అభిమానులు భారీ ఎత్తున పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేశారు

## సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 17

ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

## సౌదీ అరేబియాలో భారతీయ యాత్రికులతో ఉన్న బస్సు ఘోర ప్రమాదం పై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 17

మక్కా నుంచి మదీనా వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని. అందులో హైదరాబాద్ వాసులు కూడా ఉన్నారని మీడియా వార్తలు వచ్చాయి. వెంటనే స్పందించిన సీఎం పూర్తి వివరాలు తెలుసుకోవాలని సీఎస్, డీజీపీ ని అదేశించారు. తెలంగాణ కు చెందిన వారు ఎంత మంది ఉన్నారని ఆరా తీశారు. కేంద్ర విదేశాంగ శాఖ, సౌదీ ఎంబస్సీ అధికారులతో మాట్లాడాలని సూచించారు. అవసరమైతే వెంటనే తగిన సహాయక చర్యలకు రంగంలోకి దిగాలని అదేశించారు సీఎం అదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఢిల్లీ లో ఉన్న కోఆర్డినేషన్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్ ను అప్రమత్తం చేశారు. ప్రమాదం లో మన రాష్ట్రానికి చెందిన వారు ఎంత మంది ఉన్నారనే వివరాలు సేకరించి వెంటనే అందించాలని అదేశించారు. సచివాలయం లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.

## సౌదీ బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి.



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 17

మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన మోదీ. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా : ప్రధాని మోదీ

## రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 17 రామోజీ రావు అందించిన విలువలు, సంప్రదాయాలను కొనసాగిస్తున్న రామోజీ గ్రూప్ ను అభినందిస్తున్నా సంస్థలను నిర్వహించడం అంత ఆషామాషీ కాదు.. రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి రామోజీ ఫిల్మ్ సిటీ ఒక గొప్ప ఎస్సెట్ రాష్ట్రంలో నాలుగు వండర్స్ ఉన్నాయని అనుకుంటే అందులో ఒకటి చార్మినార్, రెండోది గోల్కొండ, మూడోది హైటెక్ సిటీ.. నాలుగో వండర్ గా రామోజీ ఫిలిం సిటీ నిలిచింది స్క్రిప్ట్ తో వచ్చి. ప్రింట్ తీసుకుని వెళ్లండి అని రామోజీ ఫిలిం సిటీని ప్రారంభించినప్పుడు రామోజీ రావు అనేవారు ఇప్పుడు ఫిల్మ్ సిటీని ఆస్థాయిలో తీర్చిదిద్దారు నిద్రలేవగానే ఈనాడు చదవడం.. నిద్రపోయే ముందు ఈటీవీ వార్తలు చూడడం అందరికీ అలవాటుగా మారిపోయింది. వాస్తవాలను అందించాలన్న తపన వారిలో కనిపిస్తుంది పచ్చళ్లు తింపించినా, పత్రిక చదివించినా అది రామోజీ రావుకే సాధ్యమైంది ప్రతీ రంగంలో రామోజీ రావు తన ముద్ర వేశారు.. రామోజీ ఎక్సలెన్స్ అవార్డు పొందిన వారికి అభినందనలు మనందరం రామోజీ రావు ఆలోచనలని భవిష్యత్ తరాలకి అందించే ప్రయత్నం చేయాలి రామోజీ ఒక పేరు కాదు ఒక బ్రాండ్ ఆ బ్రాండ్ ను అలాగే కొనసాగించాలి.. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం ఉంటుంది.

## ఎయిడెడ్ ఉపాధ్యాయులకు మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం కల్పించాలి

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రస్తుతం 765 ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే 2500 మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి 1998 నుంచి ప్రభుత్వ మునిసిపల్ జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల మాదిరి మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యం లేదని తెలిపారు. కనుక అప్పటి నుంచి ఉపాధ్యాయులు తమ స్వంత ఖర్చులతోనే వైద్యం చేయించుకున్నారు. కరోనా సమయంలో రాష్ట్రవ్యాప్తంగా ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు 169 మంది మరణించారని తెలిపారు. వారి ఆరోగ్యం కొరకు కుటుంబ సభ్యులు ఐదు లక్షల నుంచి 25 లక్షల వరకు ఖర్చు చేశారు.

## వడ్వాట్ గ్రామంలో. జోరుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం వడ్వాట్ గ్రామంలో, జోరుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా,.గుంట పద్మమ్మ. % గుంట క్రిష్టప్ప జీకే, భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న, ఎంపీడీఓ శ్రీనివాస్ సార్ హౌసింగ్ ఏఈ గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ , మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ జి రవీందర్ ఈ రాఘవ రెడ్డి ఎన్ గోపాల్ రెడ్డి , వాకిటి చిన్న కిష్టన్న , బి. కృష్ణమూర్తి మరియు గ్రామ పెద్దలు గ్రామ యువకులు, పాల్గొనడం జరిగింది

## నారాయణపేట నియోజకవర్గంలో బలోపేతం అవుతున్న జనసేన పార్టీ

మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్.డాక్టర్ మణికంఠ గౌడ్



నివాస్ న్యూస్. ప్రతినిధి.నారాయణపేట నియోజకర్గం దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామం లో నారాయణపేట నియోజకవర్గం లోని మొదటి జానసేన పార్టీ కార్యాలయం ఆదివారం నాడు సాయంత్రం 6 గం లకు ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మక్తల్ నియోజక వర్గ ఇంచార్జి డాక్టర్..మణికంఠ గౌడ్ హాజరై ప్రారంభించడం జరిగింది అలానే టీ జన జాగృతి యూట్యూబ్ చానెల్ ను కూడా ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి నారాయణపేట నియోజకవర్గం నుండి మక్తల్ నియోజక వర్గం నుండి కొడంగల్ నియోజక వర్గం నుండి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు క్యాతనపల్లి జనసేన నాయకులు అజయ్ కుమార్,రాజు నరేష్ సదానంద్ కృష్ణా లక్ష్మీకాంత్ గ్రామ యువకులు గ్రామ పెద్దలు ఇతరులు పాల్గొన్నారు. డాక్టర్. మణికంఠ గౌడ్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ నాయకత్వం అడుగుజాడల్లో నడవాలని రాబోయే ఎన్నికల వరకు బలమైన నాయకులు గా నారాయణపేట లో బలమైన పార్టీ గా ఎదిగేలా కష్టపడాలని జనసైనికులనుదేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ నాయకులు రామన్ గౌడ్ బాల్ రెడ్డి భీమేష్ వెంకట్ రెడ్డి పరశురా%శీ% ఉమేష్ శివ పవన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## అరుణమ్మకు శుభాకాంక్షలు తెలిపిన భాజాపా సీనియర్ నాయకులు

భాజపా సీనియర్ నాయకులు. బిజ్వార్ మహేష్ గౌడ్.



నివాస్ న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం.. భారత రాజ్యాంగ 130 వ సవరణ బిల్లు 2025 జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యురాలుగా పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు ఇటీవల కేంద్రం కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల భాజపా సీనియర్ నాయకులు బిజ్వార్ మహేష్ గౌడ్ సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో డీకే అరుణమ్మను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ జాయింట్ పార్లమెంటరీ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం తీవ్రమైన నేరారూపణలు ఎదుర్కొంటున్న ప్రధానమంత్రి,ముఖ్యమంత్రులు సహా,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ మంత్రులను 30 రోజులు నిర్బంధంలో ఉన్నచో ఆ పదవుల నుంచి తొలగించే నిబంధనలను ఈ బిల్లులో ప్రతిపాదించారని తెలిపారు.జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ.బిల్లు 2025, యూనియన్ టెర్రిటరీస్ సవరణ.బిల్లు 2025 వంటి మూడు కీలక బిల్లులను పరిశీలించవచ్చని పేర్కొన్నారు. అంతకుముందు వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు 2024 బిల్లుపై జీపిసి కమిటీ సభ్యురాలుగా డీకే అరుణ ఎన్నికై ఆ బిల్ పాస్ అవడంలో కూడా డీకే అరుణ కీలక పాత్ర పోషించాలని గుర్తు చేశారు.జేపిసి మెంబర్ గా పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మకు కేంద్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగోలో గని ప్రమాదం

బ్రజవిల్లే : రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో లువాలాబా ప్రావిన్స్‌లో గనిలో వంతెన కూలి 32 మంది కార్మికులు మృతి చెందారు. మరో 20 మంది పరిస్థితి విషమంగా ఉంది. మృతి చెందిన వారిలో మైనర్లు ఉన్నారు. ఆగేయ ప్రాంతంలో కమోటో కాపర్ కంపెని (కెసిసి) ఆధ్వర్యంలో నడుపుతున్న గనిలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఇప్పటి వరకూ 32 మృతదేహాలను శిథిలాల నుండి వెలికితీసామని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని పట్టన మేయర్ వెలోనిక్ ఉపిట్ తెలిపారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. అయితే ఈ గనిలో సుమారు 2 వేల మందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారు. శనివారం నాడు కంపెనీ భద్రతా సిబ్బంది అకస్మాత్తుగా అక్రమ కార్మికులపై కాల్పులు జరిపారు.

## టీఎస్ యుటిఎఫ్12వ.మండల మహాసభలను విజయవంతం చేయండి : జిల్లా కార్యదర్శి డిఎస్.నాగేశ్వరరావు




నివాస్ న్యూస్ ఏన్కూర్

బుధవారం నాడు స్థానిక మండల కేంద్రంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏన్కూర్ పాఠశాల కూరపాటి పాండురంగయ్య ప్రాంగణంలో నిర్వహించబోతున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) ఏన్కూర్ మండల శాఖ 12వ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు ఉపాధ్యాయులను కోరారు. మండల అధ్యక్షులు బానోత్ రామచంద్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ మహాసభకు ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కమిటీ పనితీరుపై చర్చించాలని అన్నారు. అదేవిధంగా భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించుకోవాలని, ఉపాధ్యాయులకు మంచి సర్వీస్ అందిస్తూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఎల్లవేళల కృషి చేయాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని నాగేశ్వర రావు కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య,ఉపాధ్యక్షులు జె.పుల్లయ్య,శ్రీదేవి, రాఘవరావు,నరసింహారావు,శంకర్రావు,నాగేశ్వరరావుశ్యాం కుమార్, సింగ్యా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతకు అడుగడుగున అవస్థలే.

మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. మాగనూరు మండలం.పత్తి కొనుగోలు చేయాలని రైతులకు మద్దతుగా జాతీయ రహదారిపై రాస్తారోకో లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం. ఆరుగాలం కష్టపడి చెమటోడ్చి పండించిన పత్తి పంటను ప్రభుత్వం కొనలేక రైతన్నలు ఇబ్బందులు పాలు చేయడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం లో రైతన్నలకు అన్ని కష్టాలే మిగిలాయని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మక్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలం వడ్వాట్ రోడ్ లో ఉన్నటువంటి పత్తి మిల్లులో రైతుల వద్ద పత్తి కొనుగోలు నిలిపివేయడంతో, ఆగ్రహించిన రైతన్నలు పత్తిని వెంటనే కొనుగోలు చేయాలని జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమానికి దిగారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హుటాహుటిన అక్కడికి చేరుకొని రైతుల పక్షాన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొరవీలు పెడుతూ ఉందని, రైతన్నలు పొలంలో పండించిన పంటను మాత్రమే కొనుగోలు కేంద్రాలకు ఇస్తున్నారు తప్ప, ఇతర పంటను తీసుకురావడం లేదని అన్నారు.

## జిల్లాస్థాయి క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి ఈ టి బి గోపాలం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, సిహెచ్. ఐలయ్య ఆదేశాల మేరకు, గద్వాల జిల్లా షూటింగ్ బాల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంజునాథ్ ఆధ్వర్యంలో ఈ నెల 16న ఆదివారం గద్వాల ఇండోర్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి అస్మిత ఖే లో ఇండియా షూటింగ్ బాల్ ఉమెన్స్ ఓపెన్ టు ఆల్ టోర్నమెంట్ లో నారాయణపేట జిల్లా మహిళలు అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి ప్రథమ స్థానం పొంది ట్రోఫీ, మెడల్స్ ను గద్వాల డివైస్ ఓ ఎం. కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, సీనియర్ రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్స్ కే. ప్రభాకర్ ,వీర వసంత రాయుడు చేతుల మీదుగా బహుమతులు పొందినట్లు ఉమ్మడి జిల్లా చైర్మన్ బి.గోపాలం తెలిపారు. ఈ టౌన్మెంటు బహుమతులను సొంత ఖర్చులతో బి.గోపాలం అందజేశారు. ఈ పోటీలలో నారాయణపేట జిల్లా మహిళలు స్రవంతి, దివ్య, ప్రవీణ, శ్రీజ, కీర్తి, సువర్ణ, బిందు, అనూష, లక్ష్మి, నందిని ,రాధమ్మ, ప్రవళిక, దీపిక ,జోష్న ,,నవనీత, నీరజ, రాణి, వీరు గద్వాల ఏ,బి , జట్లను, వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్నగర్ 5 జట్లను ఓడించి విన్నర్స్ గా నిలిచారని బి.గోపాలం సంతోషాన్ని వ్యక్తపరిచారు. వీరందరూ ఈ నెల చివర్లో రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ లో జరుగు రాష్ట్ర స్థాయి ఖే లో ఇండియా ఉమెన్స్ షూటింగ్ బాలు పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ టోర్నమెంటులో నారాయణపేట జిల్లా కోచులుగా, పీఈటీలు ఎస్. రమేష్ కుమార్, ఆర్. స్వప్న, ఎస్. శ్రీలత వ్యవహరించారు. గెలుపొందిన మహిళలను, అందుకు కృషిచేసిన పిఈటిలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఐలయ్య ఉపాధ్యక్షుడు బి.గోపాలం, గద్వాల డి వై ఎస్ ఓ ఎం కృష్ణయ్య ఘనంగా సన్మానించి, అభినందించారు.

## భూక్య రాజేందర్ మౌనిక మ్యారేజ్ రిసెప్షన్ లో మంత్రి కొండ సురేఖ.

కార్పొరేటర్ రవి నాయక్, రాజు నాయక్, టీవీ5 యాంకర్ రేచల్, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.





హనుమకొండ జిల్లా నవంబర్ 17 న్యూస్.

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీ లోని భూక్య కమలమ్మ హరి సింగ్ నాయక్ కుమారుడు రాజేందర్ కోడలు మౌనిక, పెళ్లి రిసెప్షన్ భీమారం తారా గార్డెన్ లో ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలుపుతూ పట్టు వస్త్రాలు వధూవరులకు అందజేయడం జరిగింది వీరితోపాటు రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా అనూష రవి నాయక్, టీవీ5 యాంకర్ రేచల్ (రజిత), లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, ఆర్టీసీ డిపార్ట్మెంట్ ఎస్సీ ఎస్టీ యూనియన్ అధ్యక్షులు లావుడియా వనిత గోవర్ధన్, మంత్రివర్యులు కొండ సురేఖ గన్మెన్ జ్యోతి సునీల్ నాయక్, చుక్కి బాయి చొక్లా నాయక్, భూక్య సునీత మోహన్ నాయక్, బిల్డర్ రాధా రాజు నాయక్, వెంకన్న నాయక్, వినోద్, కోర్ర విమల జట్ మాల్, ప్రమోద్, కేతావత్ సందీప్ కుమార్, లావుడియా శ్రీను నాయక్, మాలోత్ పులి రాజు, బిక్షపతి, స్వాతి రవీందర్ నాయక్, మను శ్రీ, శ్రీమన్, దీప్తి, విశ్వతేజ్, నవనీత్, చోటు నాయక్, కాంతమ్మ, బుజ్జమ్మ సరూప, అరుణ్, బిక్షు నాయక్, రాందాస్, రమేష్ నాయక్, రాజేందర్, నగేష్, లోకేష్, సుమన్, జగ్ మల్, సత్తయ్య, రాజు, సుమన్, రమేష్, మొదలైన వారు రాజకీయ నాయకులు బంధుమిత్రులు పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది...

## ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా సంబంధిత అధికారులను ఆదేశించారు....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 17 మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధిక గుప్తా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ లతో కలిసి, (109) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ప్రజలు వారి సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఎంతో నమ్మకంతో మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్,2025 లో జరిగే గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ కు స్థల పరిశీలన చేసిన ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క...

తెలంగాణ ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖ





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 17 డిసెంబర్,2025 లో జరిగే గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ కు స్థల పరిశీలన చేసిన ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క డిసెంబర్, 2025 లో జరిగే గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ లో భాగంగా వేదికను ఎంచుకోవడానికి జిల్లాలోని దుండిగల్ మండలం లో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 453 - 454 లను ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ ఐ ఏ ఎస్.,, కలెక్టర్ మను చౌదరి ఐ ఏ ఎస్.,, ఈ వి నర్సింహా రెడ్డి ఐ ఏ ఎస్., లతో కలిసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ రైసింగ్ విజన్ 2047 అభివృద్ధి లో భాగంగా ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారులను కూడా ఆహ్వానం పలుకుతోందని తెలిపినారు.

హైదరాబాద్ అనుకూలమైన వాతావరణం మరియు అత్యంత నైపుణ్యం తో కూడిన మానవ వనరులు కలిగి ఉన్నందున పెట్టుబడిదారుల ను మరింతగా ఆకర్షిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, టీ శ్యామ్ ప్రకాష్ ఆర్ డీ ఓ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయం వద్ద అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 17 చర్ల మండలం, కలివేరు గ్రామంలో మరియు చర్ల కార్తిక మాసం చివరి సోమవారం సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం నందు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు అన్నప్రసాదం వడ్డించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు కలిసి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని శాలువాతో సన్మానించారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి కిన్నెరసానిలో ఐటిడిఏ జోనల్ స్థాయి గిరిజన క్రీడలు ప్రారంభం

**క్రీడా మైదానాన్ని పరిశీలించిన ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా క్రీడా అధికారి బి.గోపాల్ రావు, ఏటీడీవో చంద్రమోహన్,**




**నివాస్ న్యూస్ పాల్వంచ**

ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఐఏఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం ఐటిడిఏ పరిధిలో జోనల్ స్థాయి లీగ్ పోటీలు మరియు ఎంపికల గిరిజన క్రీడలు నవంబర్ 18, 19 తేదీలలో ప్రభుత్వ ఆదర్శ క్రీడా పాఠశాల,కిన్నెరసానిలో నిర్వహించనున్నారు.నవంబర్ 18న బాలికలు,19న బాలురు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో సిద్ధం చేసిన క్రీడా మైదానాలను ట్రైబల్ వెల్ఫేర్ జిల్లా క్రీడా అధికారి బి.గోపాల్ రావు,ఏటీడీవో చంద్రమోహన్ పరిశీలించారు. వాలీబాల్,కబడ్డీ,ఖో–ఖో, టెన్నికోయిట్,విలువిద్య, అథ్లెటిక్స్,400 మీటర్ల పరుగుపందెం,చేస్,క్యారమ్ తదితర క్రీడల మైదానాలు పూర్తిగా సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. జోనల్ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 3, 4, 5 తేదీలలో వరంగల్ జిల్లా ఏటూరునాగారం ఐటిడిఏ పరిధిలో జరిగే రాష్ట్ర స్థాయి గిరిజన క్రీడల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి బొల్లి గోపాల్ రావు, ఏటీడీవో చంద్రమోహన్, ఎ.ఎస్.ఓలు కొమరం వెంకట నారాయణ,సోయం నాగేశ్వరరావు, బండ రాంబాబు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.శంకర్,వార్డెన్ పోలేబోయిన వెంకటేశ్వర్లు పి.డి లు, ఎస్.బాలసుబ్రమణ్యం, ఎ.శ్రీనగేష్ పి.రాంబాబు, ఐ.గోపాలరావు,బి.మోతిలాల్, బి.హరికృష్ణ, వి.ముత్తయ్య, వీరభద్రం అలాగే కోచ్‌లు వాసు,ప్రసాద్, స్థానిక పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ ఉప కార్యాలయాన్ని పరిశీలించిన ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్.



**నివాస్ న్యూస్ ఇల్లందు**

ఇల్లందు ప్రాంతంలో మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన సుదిమల్ల గిరిజన ఉప ఇంజినీరింగ్ కార్యాలయాన్ని ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్ పరిశీలించారు. ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్‌రెడ్డి తో పాల్గొనడానికి వచ్చిన సందర్భంలో ఇంజినీరింగ్ అధికారుల వినతితో ఈ పరిశీలన జరిగింది. పాత భవన పరిస్థితిని పరిశీలించిన ప్రాజెక్టు అధికారి,కొత్త భవనం ఆమోదం పొందే వరకూ అవసరమైన మరమ్మత్తులు చేసి కార్యాలయాన్ని నిర్వహించాలని గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మధుకర్ కు సూచించారు. ఉమ్మడి ఖమ్మం పరిధిలోని సుదిమల్ల,అశ్వారావుపేట, పాలొంచ కేంద్రాల్లో గిరిజన శాఖ సిబ్బందికి సౌకర్యం కల్పించేందుకు కొత్త ఉప విభాగ భవనాల నిర్మాణ ప్రతిపాదనలు పంపించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రధాన ఇంజినీర్ మధుకర్, ఉప ప్రధాన ఇంజినీర్ రాజు, సహాయ ఇంజినీర్లు శ్రీకాంత్, మహేందర్‌లు ప్రాజెక్టు అధికారికి వివరించారు. అనంతరం మంత్రి గారితో కలిసి జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో గిరిజన శాఖ ఇంజినీరింగ్ అధికారులు కూడా పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న చలవాది ప్రకాష్ మిత్రబృందం





నివాస్ న్యూస్ పాల్వంచ: రోజువారి కూలికి వెళ్లే శ్రీనివాస బంజార కాలనీ నివాసులైన రఘునందన్ అతని భార్య నాగమణి రోడ్డుపై టూ వీలర్ మీద వస్తుంటే ఆటో అతను రాంగ్ సైడ్ లో యాక్సిడెంట్ చేయడం వలన బండిమీద ఉన్న భార్యాభర్తలకు తీవ్ర గాయాలు అయినాయి. నాగమణికి రెండు చేతులు విరిగాయి.తల పగిలింది.వీటికి ఆపరేషన్ చేయాల్సి వచ్చింది జయ భారతి హాస్పిటల్ భద్రాచలం వారు ఆపరేషన్ వరకు మాత్రం ఫ్రీగా చేస్తాము మెడిసిన్ టెస్ట్ లు బయట ఖర్చులు సుమారుగా ఒక 25 వేల రూపాయలు వరకు అవ్వచ్చు అని తెలియజేశారు. 25 వేల రూపాయల సహాయ నిమిత్తం వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ దగ్గరికి వచ్చి సహాయం చేయమని అడగగా వారు వారి మిత్రులు అందరూ కలిసి 15,200/- రూపాయలు తక్షణ సహాయం కింద ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, కొల్లు రాము, ధారా నగేష్ పాల్గొన్నారు.

# ఏసీబీ చిక్కిన సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 17,నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

ఏసీబీ డిఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో దాడి. యాకుబ్ పాషా గతం నెలలో ఒక రేషన్ షాపు తనిఖీ చేసి స్టాక్ తక్కువగా ఉందని కేసు నమోదు చేశారు. షాపును సీజ్ చేశారు. రూ.30 వేలు లంచం తీసుకుంటు పట్టుబడ్డాడు. విజయ్ అనే అసిస్టెంట్ ద్వారా డబ్బులు అడిగించారు. అసోసియేషన్ అధ్యక్షులు శబరిష్ ద్వారా లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఈ కేసులో డిప్యూటీ తహసీల్దార్, యాకుబ్ పాషా, విజయ్,శబరిష్ లను అరెస్ట్ చేశారు.

# ఇల్లందు వై టి సి లో ఉపాధ్యాయులకు 5 రోజుల సామర్థ్య అభివృద్ధి శిక్షణ ప్రారంభం

**విద్యార్థులకు విద్యతోపాటు సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలి:డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి యన్.విజయలక్ష్మి**



**నివాస్ న్యూస్ ఇల్లందు**

స్థానిక ఇల్లందు వైటీసీ కేంద్రంలో సోమవారం నుంచి ఐటిడిఎ పరిధిలో ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 5 రోజుల ఉపాధ్యా సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి యన్.విజయలక్ష్మి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఈ ఐదు రోజుల సామర్థ్య నిర్మాణ శిక్షణ ఉపాధ్యాయులకు దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహ మరియు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడానికి ఉపాధ్యాయులు ముందుండాలని ఆమె కోరారు. హిందీ,ఇంగ్లీష్,తెలుగు భాషలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మొత్తం 140 మంది ఉపాధ్యాయులు,9 మంది డి.ఆర్.పీలు పాల్గొన్నారు. ఇల్లందు ఏటిడిఓ యు.భారతిదేవి,వైరా ఏటిడిఓ లు వి.రమేష్,ఎన్.రాధమ్మ, ఖమ్మం ఏసీఎంఓ ఎల్.రాములు,ఎస్‌సీఆర్‌పీలు బి.బాల, బి.శంకర్ జి.మూన డి.నాగేంద్రబాబు ఇల్లందు, ఖమ్మం హెచ్ డబ్ల్యు ఓ లు సత్యవతి పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం తొలి రోజు విజయవంతంగా కొనసాగింది.

# పరిపాలన విభాగంలో హెచ్.ఎం లకు మెలకువలు నాయకత్వ లక్షణాల పెంపుదలకు శిక్షణ దోహదం చేస్తుంది:డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్

**బోధన సులభతరంగా కోసం శిక్షణ అవసరం: ఎ సి ఎం ఓ కె.రమేష్**




**నివాస్ న్యూస్ భద్రాచలం**

గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు సబ్జెక్టుకు సంబంధించిన బోధన సామర్థ్యాల అభివృద్ధి అలాగే ప్రధానోపాధ్యాయులు పాఠశాల అభ్యాసన ప్రక్రియలు పరిశీలించి పర్యవేక్షణ చేయడానికి శిక్షణ అందిస్తున్నట్లు ఈ శిక్షణను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు సరైన విద్యాబోధన చేయాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ అన్నారు. సోమవారం నాడు భద్రాచలం పట్టణంలోని బీఈడీ కళాశాలలో ఐటిడిఎ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 5 రోజుల ఉపాధ్యా సామర్థ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాపాల్గొని శిక్షణ కార్యక్రమమును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఈ ఐదు రోజుల సామర్థ్య నిర్మాణ శిక్షణ ఉపాధ్యాయులకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఉపాధ్యాయులకు సులభంగా పాఠ్యపుస్తకాలు బోధించడానికి ఉపయోగపడుతుందని,దీనిని ఉపాధ్యాయులందరూ చక్కగా ఉపయోగించుకొని పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యేలా బోధించడానికి దోహదపడుతుందని, విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహ మరియు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడానికి ఉపాధ్యాయులు ముందుండాలని ఆయన అన్నారు.హెచ్‌ఎంలు పరిపాలన విభాగంలో మెలకువలు నాయకత్వ లక్షణాల పెంపుదలకు తరగతి గదిలో అభ్యాసన ప్రక్రియ ఎలా జరుగుతుందో పరిశీలించడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. హిందీ,ఇంగ్లీష్,తెలుగు భాషలలో నిర్వహిస్తున్న ఈ శిక్షణలో మొత్తం 180 మంది ఉపాధ్యాయులు,12 మంది డి.ఆర్.పీలు పాల్గొన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీర నాయక్,డీఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ భవాని,ఏసీఎంఓ రమేష్,ఎస్ సి ఆర్ పిలు, హెచ్‌ఎంలు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# నాగారంలో అద్భుతంగా జరిగిన అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ








నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నవంబర్ 17 నాగారం మున్సిపల్ పరిధిలోని సుర్వి బాబాయ్య ఫంక్షన్ హాల్లో సోమవారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి వారి 18వ మహా పడిపూజ అత్యంత వైభవంగా నిర్వహించబడింది. మాదిరెడ్డి భూపాల్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ పవిత్ర కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమానికి సుమారు 1500 మంది అయ్యప్ప స్వాములు, మరో 1500 మంది భక్తులు హాజరై, స్వామి వారి మహా పడిపూజలో పాల్గొన్నారు. ఫంక్షన్ హాల్ అంతా భక్తులతో కిక్కిరిసిపోయి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పాల్గొన్న ప్రముఖులు ఈ మహా పడిపూజలో పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందారు. ప్రధానంగా పాల్గొన్న : ఈటెల రాజేందర్ (ఎంపీ,) చామకూరా మల్లారెడ్డి (ఎమ్మెల్యే), మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస రెడ్డి,బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు తేళ్ల శ్రీధర్,మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి. వీరితో పాటు మాజీ కౌన్సిలర్లు, ప్రాంతీయ ప్రజా ప్రతినిధులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాదిరెడ్డి వెంకటరెడ్డి ధన్యవాదాలు: కార్యక్రమ నిర్వాహకులు, మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, మహా పడిపూజకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అయ్యప్ప స్వాములకు, భక్తులకు, రాజకీయ ప్రముఖులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భక్తులందరిపై శ్రీ అయ్యప్ప స్వామి కృప, ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# మేడ్చల్ వైద్యారోగ్యశాఖలో కలకలం: ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించిన డాక్టర్ నవనీతపై ఆరోపణలు







నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 17 మేడ్చల్ జిల్లా వైద్యారోగ్య శాఖలో ఒక డాక్టర్ ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా వ్యవహరించారన్న ఆరోపణలు పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. కాంట్రాక్టు, రెగ్యులర్ సేవలతో కలిపి దాదాపు 9 – 10 సంవత్సరాలుగా ఒకే స్థానంలో పనిచేస్తున్న షాపూర్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు చెందిన డాక్టర్ నవనీత తాజాగా వివాదానికి కేంద్రబిందువుగా మారారు. జిల్లా వైద్యారోగ్యశాఖ స్పష్టమైన ఆదేశాల ప్రకారం, ఆమె డిప్యూటేషన్ రద్దు చేసి, తక్షణమే తన మూలస్థానం మెడ్చల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో హాజరు కావాల్సి ఉంది. అయితే, విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు, డాక్టర్ నవనీత షాపూర్ నగర్ యు పి హెచ్ సి నుంచి సరైన విధంగా రిలీవ్ కాకుండానే, అలాగే మెడ్చల్ సిహెచ్సిలో హాజరు కాకుండానే, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా సెలవులకు వెళ్లినట్లు తెలుస్తోంది. ప్రజల్లో ఆగ్రహం – ప్రజాప్రతినిధుల ప్రశ్నలు: డాక్టర్ నవనీత ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకపోవడంపై ప్రజలు, ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహంతో ప్రశ్నలు లేవనెత్తుతున్నారు: ప్రైవేట్ ప్రాక్టీస్ భయం? షాపూర్ నగర్‌లో ఉన్న ఆదాయం, సౌకర్యాలు కోల్పోతామనే భయంతోనే బదిలీ ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తున్నారా? ప్రభుత్వ ఆదేశాలకు మినహాయింపా? సాధారణ ఉద్యోగులకు వర్తించే ప్రభుత్వ నియమాలు ఆమెకు వర్తించవా? బదిలీని అడ్డుకోవడానికి ఉన్నతస్థాయిలో ప్రయత్నాలు జరుగుతున్నాయా? క్రమశిక్షణ ఉల్లంఘన "ప్రభుత్వ సేవ అంటే క్రమశిక్షణ. కానీ ఆదేశాలను పాటించకుండా సెలవులకు వెళ్లడం పూర్తిగా సేవా నియమాలకు విరుద్ధం కాదా?" అని ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. 'డబ్బుతో సౌకర్యం సాధ్యమే' అనే నమ్మకానికి ఉదాహరణ? డాక్టర్ నవనీత వ్యవహారం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. "ప్రభుత్వ ఆదేశాలు కేవలం రూపకల్పన మాత్రమే కావాలంటే డబ్బుతో మనకు నచ్చిన పోస్టింగ్‌ను దక్కించుకోవచ్చు" అనే ప్రమాదకరమైన భావజాలాన్ని బలపరుస్తున్న ఉదాహరణగా ఈ ఘటనను పలువురు పేర్కొంటున్నారు. డిప్యూటేషన్ రద్దు అయినప్పటికీ అదే స్థానంలో కొనసాగేందుకు ఆమె తరఫున ప్రయత్నాలు జరుగుతున్నాయన్న సమాచారం వెలుగులోకి రావడంతో ఈ వ్యవహారం మరింత చర్చనీయాంశమైంది. తదుపరి చర్యలపై ప్రభుత్వ దృష్టి: ప్రభుత్వ ఆదేశాలకు లోబడాలి అనబడిన ప్రభుత్వ ఉద్యోగి, అది కూడా ఉన్నతస్థాయి డాక్టర్, ఈ విధంగా వ్యవహరించడం పట్ల ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై అందరి దృష్టి నిలిచింది.

# ఎస్వీయూలో అంతర్జాతీయ కాలిబర్ సదస్సు

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం లైబ్రరీ సైన్స్, ఇన్ఫ్లిబ్నెట్ కేంద్రం, గాంధీనగర్ గుజరాత్ సంయుక్త ఆధ్వర్యంలో కాలిబర్ 2025 మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు శ్రీనివాస ఆడిటోరియంలో సోమవారం నిర్వహించారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షులు, అంబేద్కర్ యూనివర్సిటీ ఇంచార్జ్ విసి ఆచార్య ఎస్. విజయభాస్కరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజన్ 2047 కు అనుగుణంగా సమాచార సేవలు అందించాలని గ్రంథపాలకులకు పిలుపునిచ్చారు. ఇన్ఫ్లిబ్నెట్ డైరెక్టర్ ఆచార్య దేవకి మదల్లి మాట్లాడుతూ తాము దేశంలోని వివిధ యూనివర్సిటీలలో మహాసభలు నిర్వహించి ఏ విధంగా గ్రంథాలయ పాలకులను, గ్రంథాలయ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నామో తెలిపారు. యుజిసి విభాగం అయిన ఇన్ఫ్లిబ్నెట్ కేంద్రం సమాచార వ్యాప్తికి అనుసరిస్తున్న వివిధ సాంకేతిక పద్ధతులను వివరించారు. సదస్సులో ముఖ్య అతిథి ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక వర్సిటీ విసి ఆచార్య ఉమాకాంజిలాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏర్పరచుకున్న వికసిత్ భారత్ 2047 కి అనుగుణంగా గ్రంథ పాలకులు, గ్రంథాలయాలు ఎలాంటి పాత్రను పోషించాలో సమగ్రముగా వివరించారు. ఏ దేశంలో అయితే గ్రంథాలయాలు ఆదరణకు, గుర్తింపుకు నోచుకుంటాయో ఆ దేశాలలో అభివృద్ధి ఫలాలు ప్రతిఫలిస్తాయని తెలిపారు.

# తిరువూరు డివిజన్ మండల కార్యాలయాల్లో కొందరు అధికారుల నిర్లక్ష్యంతో సమస్యలతో సత మొత్తమవుతున్న ప్రజలు

**మండల కార్యాలయాల్లో నియంత పోకడలు పోతున్న కొందరు అధికారులు!**
**ప్రజా సమస్యలపై పత్రికలో ప్రచురులు చేస్తున్న వార్తలను!**
**గమనించి పరిశీలించి క్రింద అధికారులు చర్యలు తీసుకుని!**
**మండల ప్రజా సమస్యలపై పై ఉన్నత అధికారులు స్పందించాలి!**
**ఆరోపించిన-ప్రజాపక్షనేత-మెహర్ బాబా!**



నివాస్ న్యూస్:నవంబర్.18 తిరువూరు ప్రతినిధి మెహర్ బాబా

తిరువూరు డివిజన్ మండల కార్యాలయంలో నియంత పోకడలు పోతున్న కొందరు అధికారులు. సమయానికి విధులకు రారు వచ్చిన దగ్గరనుంచి పర్సనల్ ఫోన్లతో మునిగిపోతూ ఫిర్యాదుదారులు ఏం చెబుతున్నారు వారికి పట్టవు చేతివాటాలు ఎక్కువైపోతున్న నేపథ్యంలో కొన్ని కార్యాలయాల్లో కింద ఉన్న అసిస్టెంట్ అధికారులు చేతివాటం చూసుకొని వారు ఏం చెప్తే అదే చేస్తారు ఈ అధికారులు. రెవెన్యూ కార్యాలయాలు చుట్టూ నెలలు,సంవత్సరాలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న ప్రజలు. సామాజిక కార్యకర్తలకు జర్నలిస్టులకు చెప్పుకున్న ఫలితం శూన్యం. ఈ అధికారుల తీరును పత్రికలలో ప్రచురించి పై ఉన్నత అధికారుల దృష్టిలో తీసుకువెళ్తే కనీసం మందలించని పై ఉన్నత అధికారులు జర్నలిజాన్ని చులకన చేస్తున్న పై ఉన్న అధికారులు. ఈ మంచి కూటమి ప్రభుత్వంలో కూడా ఈ తిరువూరు నియోజకవర్గంలో ఈ అధికారులు తీరు మారదా అని వాపోతున్న సమస్యల బాధిత ప్రజలు. కొందరు అధికారులు మేము గ్రూపు వన్ నుంచి వచ్చామంటారు. మేము నియంత అనుకుంటారు. వీరికి మించిన నియంతలు మండల అధికారులు. ఇరువర్గాల అధికారులతో నలిగిపోతున్న రెవెన్యూ డివిజన్ రెవెన్యూ డివిజన్ లో మండల ప్రజలు.

# కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నాగారం మున్సిపాలిటీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పుట్టినరోజు వేడుకలు సోమవారం వారి నివాసంలో ఆనందభరిత వాతావరణంలో జరిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు ఆమె నివాసానికి వచ్చి కేక్ కట్ చేసి, శ్రీదేవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానంగా పాల్గొన్న నాయకులు: నాగారం మున్సిపల్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,నాగారం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్,టీజేఎస్ అధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్ రెడ్డి,సత్యనారాయణ కాలనీ ఆర్గనైజర్, సెక్రటరీ భద్రు నాయక్.ప్రముఖ నాయకులు కార్పొరేటర్ శ్రీదేవికి పుష్పగుచ్ఛాలు అందించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ముప్పు శ్రీనివాస్ రెడ్డి ప్రసంగం: ఈ సందర్భంగా మాట్లాడిన మున్సిపల్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ కట్టుబడి పనిచేస్తున్నారని అభినందించారు. ఆమె ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో నాగారం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. పుట్టినరోజు వేడుకలు ఆనందోత్సాహాలతో సాగాయి.

# ప్రీస్కూల్ పిల్లలకు ప్రతిరోజు 100 మి.లి.పాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క





ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 17

సోమవారం ములుగు జిల్లాలో కొత్త గా పైలెట్ ప్రాజెక్టుగా అంగన్వాడి కేంద్రాల్లో 3 నుండి 6 సంవత్సరాల ప్రీ స్కూల్ పిల్లలకు ప్రతి రోజు 100 మి.లీ. పాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారంలో మార్పులు చేసి పిల్లలు ఆరోగ్యంగా ఉండడానికి

నాణ్యతమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు అంగన్వాడీ టీచర్లకు,హెల్పర్లకు నూతన యూనిఫాంలు అందించామని అన్నారు ములుగు జిల్లాలో ఈ కార్యక్రమంలో చేయడం చాలా సంతోషంగా ఉందని మంత్రి సీతక్క అన్నారు ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూ ఓ తుల రవి, సి డి పి ఓ శిరీష, అంగన్వాడి టీచర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం అయిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర మంత్రి సీతక్క





ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 17

వెంకటాపూర్ మండలం గంపోనిగూడెం గ్రామానికి చెందిన గంప సుమలత ఇల్లు షార్ట్ షర్క్యూట్ వల్ల కాలిపోగా రాష్ట్ర మంత్రి సీతక్క వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు పూర్తిగా ఇల్లు దగ్ధం కావడంతో వారి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పి వారి కుటుంబానికి బియ్యం, దుప్పట్లు,దుస్తులు అందించి ఆర్థిక సాయం చేశారు మంత్రి సీతక్క వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ జిల్లా నాయకులు,సీనియర్ నాయకులు,మండల నాయకులు,యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇండియన్ బ్యాంక్ ప్రారంభ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సీతక్క





ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 17

ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా ప్రారంభిస్తున్న ఇండియన్ బ్యాంక్ బ్రాంచ్ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలో ఇండియన్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ఏర్పాటు చేయడం సంతోషం అని మహిళ సంఘాల వారికి చాలా ఉపయోగంగా ఉంటుందని అన్నారు ములుగు జిల్లా ప్రజలు ఇండియన్ బ్యాంక్ వారి సేవలు వినియోగించుకోవాలని సూచించారు

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,ఇండియన్ బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విజయవాడ భవానిపురం రోడ్డుపై ఇసుక వ్యాపారం

## ఒకపక్క వే బ్రిడ్జి కాటా మరోపక్క రోడ్డుపైన ఇసుక అమ్మకాలు

విజయవాడ నివాస్ న్యూస్

నవంబర్ 17 వైయస్సార్సీపి ప్రభుత్వంలో ఎంపీ నందిగాం సురేష్ తాలూకా అంటూ బిల్లులు లేకుండా చక్రవర్తి అనే వ్యక్తి విద్యాధరపురం డిపో ఎదురుగా ఇసుక అమ్మకాలు.. తాజాగా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినా కానీ భవానిపురం

పోలీస్ స్టేషన్ ఎదురుగా బైపాస్ రోడ్డు అనుకొని కనక మహా లక్ష్మి లారీ కాటా మెయింటినెన్స్ చేస్తూ మరోపక్క రోడ్డుపైనే భారీ ఎత్తున ఇసుక నిల్వలు ఉంచి ఇసుక అమ్మకాలు జరుపుతూ



జరుపుతున్న వే బ్రిడ్జి నిర్వాహకుడు చక్రవర్తి.

# అక్కినేని నాగార్జున కుటుంబంలో ఒకరు సైబర్ చీటర్స్ బారిన పడ్డారు

హైదరాబాద్ నివాస్ న్యూస్

నవంబర్ 18 డిజిటల్ అరెస్ట్ పేరుతో ట్రాప్ చేసి బయటపెట్టిన కేటుగాళ్లు..! ఆ విషయాన్ని స్వయంగా వెల్లడించిన నాగార్జున..! ఈరోజు ఐ-బొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ వివరాలను వెల్లడించడానికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నిర్వహించిన మీడియా సమావేశంలో సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు కూడా పాల్గొన్నారు.. నటులు చిరంజీవి నాగార్జున,

అక్కినేని నాగార్జున కుటుంబంలో ఒకరు సైబర్ చీటర్స్ బారిన పడ్డారు..డిజిటల్ అరెస్ట్ పేరుతో ట్రాప్ చేసి బయటపెట్టిన కేటుగాళ్లు.. ఆ విషయాన్ని స్వయంగా వెల్లడించిన నాగార్జున.. ఈరోజు ఐ-బొమ్మ నిర్వాహకుడి అరెస్ట్ వివరాలను వెల్లడించడానికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నిర్వహించిన




మీడియా సమావేశంలో సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు కూడా పాల్గొన్నారు.. నటులు చిరంజీవి నాగార్జున, నిర్మాత దిల్ రాజు సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడిన నాగార్జున.. తన కుటుంబం కూడా సైబర్ నేరగాళ్ల బారిన పడిందని, కుటుంబంలో ఒకరిని డిజిటల్ అరెస్ట్ పేరుతో కేటుగాళ్లు ఇబ్బందికి గురిచేసినట్లు తెలిపారు..! నిర్మాత దిల్ రాజు సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడిన నాగార్జున.. తన కుటుంబం కూడా సైబర్ నేరగాళ్ల బారిన పడిందని, కుటుంబంలో ఒకరిని డిజిటల్ అరెస్ట్ పేరుతో కేటుగాళ్లు ఇబ్బందికి గురిచేసినట్లు తెలిపారు..!

# అనారోగ్యంతో మరణించిన పలువురి కుటుంబాలను పరామర్శించిన మంత్రి సీతక్క





ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 17

వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన కర్క రాంరెడ్డి,రామగిరి రాములు ఇటీవలే అనారోగ్యంతో చనిపోగా సోమవారం రోజు వారి కుటుంబాలను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం చేశారు కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి ,ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి వెంకటాపూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ చక్రపు శ్రీనివాస్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తిరుమల శ్రీవారికి బంగారం, వజ్రాలతో చేసిన యజ్ఞోపవీతం సమర్పించిన నిలోఫర్ కేఫ్ యజమాని బాబురావు



**తిరుమల నివాస్ న్యూస్ నవంబర్ 17**

దాదాపు కిలో బంగారం, రూ.కోటి రూపాయల వజ్రాలతో చేయించిన యజ్ఞోపవీతాన్ని టీటీడీకి అందజేసిన బాబురావు కుటుంబం గతంలో దర్శనానికి వెళ్లినప్పుడు నాకు యజ్ఞోపవీతం ఇస్తావా అని దేవుడు అడిగినట్టు అనిపించిందని, అందుకే సమర్పించానని తెలిపిన బాబురావు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సీతక్క



**ములుగు నివాస్ న్యూస్ నవంబర్ 17**

ములుగు జిల్లా కేంద్రంలో ములుగు మండలానికి చెందిన పలువురికి రాష్ట్ర మంత్రి సీతక్క ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ , ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్ రెడ్డి ,ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా , మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, కిసాన్ సెల్ కార్యదర్శి నూనెటి శ్యామ్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రఘు ,కొంగరి నరేందర్ నాయకు తదితరులు పాల్గొన్నారు

## అనర్హతపై నిర్ణయం మీరు తీసుకుంటారా? మేం తీసుకోవాలా? నూతన సంవత్సరం సెలబ్రేషన్స్ స్పీకర్ ఎక్కడ




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 17**

జరుపుకోవాలనుకుంటున్నారో ఆయనే నిర్ణయించుకోవాలి.. ఇది కచ్చితంగా కోర్టు ధిక్కారమే.. స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ కింద నోటీసులు జారీ చేసిన సుప్రీం.. వారం రోజుల్లో సమాధానం చెప్పాలని స్పీకర్‌కు సుప్రీంకోర్టు ఆదేశం.. రోజువారీగా విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని సీజేఐ సూచన.. 4 వారాల్లో విచారణ పూర్తి చేస్తామని కోర్టుకు తెలిపిన స్పీకర్ తరఫు న్యాయవాదులు.. తదుపరి విచారణ 4 వారాలకు వాయిదా వేసిన సుప్రీంకోర్టు

## ఎస్. పి సార్ పోలీసులు పని చేయడం లేదు మహిళా ఆవేదన




**కదిరి మండలం నివాస్ న్యూస్ నవంబర్ 17**

సత్య సాయి జిల్లా,కదిరి కదిరి పోలీస్ స్టేషన్ లో మహిళ ఆత్మహత్యాయత్నం. ఓ మహిళ వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నం కు పాల్పడినట్లు సమాచారం. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు స్వీకరించలేదని మహిళ మౌనిక ఆవేదన. అక్రమ సంబంధం అంటగట్టి సోషియల్ మీడియా వేదికగా ఓ మహిళ తన ఫోటోలు పెట్టి వేధింపులు గురి చేస్తున్నారని మహిళా ఆవేదన. రెండుసార్లు ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోలేదని కన్నీటి పర్వతమైన మహిళ. కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళ.

## సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు నష్ట పరిహారం ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 17**

మరణించిన వారికి అక్కడే మత సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు చేయాలని, మృతుల కుటుంబాల నుండి ఇద్దరిని సౌదీ అరేబియా తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించిన తెలంగాణ మంత్రుల కేబినెట్.. మంత్రి అజారుద్దీన్, ఎంఐఎం ఎమ్మెల్యే, మైనారిటీ విభాగానికి చెందిన ఒక అధికారితో కూడిన బృందాన్ని సౌదీ అరేబియా పంపించాలని నిర్ణయించిన మంత్రి వర్గం..!!

## పైరసీతో సినీ పరిశ్రమకు తీవ్ర నష్టంసీపీ సజ్జనార్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 17**

పైరసీ చేస్తున్న ఐ-బొమ్మ నిర్వాహకుడు రవిని అరెస్ట్ చేశాం: సీపీ
ఇమ్మడి రవిపై నాలుగు పైరసీ కేసులున్నాయి: సీపీ సజ్జనార్
బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసి మరింత నష్టం చేశాడు: సీపీ
బెట్టింగ్ యాప్స్‌తో ఎంతోమంది డబ్బు, ప్రాణాలు కోల్పోయారు
పైరసీతో ఇమ్మడి రవి రూ.20కోట్లు సంపాదించాడు: సీపీ
రవి దగ్గర 50లక్షల మంది సమాచారం ఉంది: సీపీ సజ్జనార్
సైట్ ఓపెన్ చేసినవారి డేటా మొత్తం రవి దగ్గర ఉంది: సీపీ
డేటాను డార్క్ వెబ్‌సైట్లకు అమ్ముకున్న ప్రమాదం: సీపీ
వెబ్‌సైట్ డిజైన్, డెవలపింగ్‌లో ఇమ్మడి రవి ఆరితేరాడు: సీపీ
ఒక సైట్ బ్లాక్ చేస్తే.. మరో సైట్ ద్వారా సినిమాలు అప్‌లోడ్: సీపీ
రవి నెట్‌వర్క్‌లో ఉన్న మిగిలినవారిని కూడా అరెస్ట్ చేస్తాం: సీపీ

## చలో ఢిల్లీ కి బయలుదేరిన ములుగు జిల్లా దళిత ఆదివాసీ తెగల ప్రజలు.





**ములుగు జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 17**


దేశంలో 30 కోట్ల దళితుల ఆత్మ రక్షణకే. మంద కృష్ణమాదిగ దేశ రాజధాని లో పోరాటం మాదిగ దండోరా జాతీయ నాయకులు దళిత రత్న నెమలి నర్సయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ /మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు లి పద్మశ్రీ మందకృష్ణమాదిగన్నలి నేతృత్వంలో రేపు17 నవంబర్ 2025, దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున జంతర్ మంతర్ వద్ద జరుగు దేశవ్యాప్త దళితుల ఆత్మగౌరవ మహాసభ విజయవంతం చేయుటకు ఎం ఆర్ పి ఎస్, ములుగు జిల్లా, దళిత ఆదివాసీ ఐక్యవేదిక ముఖ్య నేతలు కార్యకర్తలు ఢిల్లీకి రైల్ తెలంగాణ ఎక్స్ ప్రెస్ లో వెళుతున్న ఈ సందర్భంగా మాదిగ దండోరా జాతీయ నాయకులు దళిత రత్న నెమలి నర్సయ్యమాదిగ మాట్లాడుతూ..... మనదేశంలో 30. కోట్ల మంది దళితుల ఆత్మ గౌరవం రక్షణ హక్కులకై. ఎమ్మార్పీఎస్. నిర్మాణంలో ఆకలినైన బరిస్థాం కానీ అవమానాన్ని సహించం నినాదాన్ని మన దళిత అణగారిన వర్గాల అండగా ఉద్యమించాల్సిన బాధ్యత మన మాదిగ దండోరా పై నెట్టబడిందని పేర్కొన్నారు. గత నెల 7 వ తేదిన భారత అత్యున్నత న్యాయస్థానమైనఅని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గావాయ్ పైన దాడి చేయడమట్టే దేశం ఉన్న ధర్మలా పేరుతో విశ్వశాల పేరుతో నిన్న వర్గాలపై రోజు వివిధ రూపాలలో దాడులు పెరుగుతున్నాయని నెమలి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటారో. వారి వారి సొంత దర్మలా ప్రకారం బ్రతుకుంటూ కుల మాతమతాల రూపూమాపె వివాహాల లో ధర్మ జోక్యం చేసుకొని ఇప్పటికే వేలాది మంది దళిత బిడ్డలను ధర్మం పేరుతో పొట్టన పెట్టుకున్నారని ఈ దేశ రాజ్యంగా హక్కుల ప్రకారం 78సంవత్సరాల అవుతున్న ఇంక మన దళితుల పై జరుగుతున్న దాడులను సహించ లేకనే రాజ్యంగా హక్కుగా దేశ భక్తులు - దేశ ద్రోవుల యుద్ధంలో ఎమ్మార్పీఎస్. మన దేశ రజాదను నడి బొడ్డున జరుగు దళితుల ఆత్మ గౌరవ బహిరంగ సభ ను జయ ప్రధం చేసుకోవాల్సిన బాధ్యత మన ఎమ్మార్పీఎస్ అధినేత పద్మ శ్రీ మంద కృష్ణమాదిగ నేతృత్వంలో జరుగు దళితుల ఆత్మగౌరవ బహిరంగ సభ తో పాలకుల మీద యుద్ధం చేయాల్సిన బాధ్యత దళితుల అందరి పక్షాన ఎమ్మార్పీఎస్ పై నెట్టబడిందని. మాదిగ దండోరా జాతీయ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ అన్నారు.

చలో ఢిల్లీకి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నేతలు నాయకులు

ఆదివాసి నాయక పోడ్అంటే హక్కుల పోరాట సమితి ఏ ఎన్ హెచ్ పి ఎస్లినాయకపోడ్ దెబ్బలి విద్యార్థి విభాగం స్టేట్ ఇంచార్జ్ (ఉస్మానియా) ఉనేని మధు నాయకపోడ్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు వావిలాల స్వామి మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి ఏంపెల్లి శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఎంఈయఫ్ ములుగు జిల్లా నాయకులు వావిలాల చందర్ రావు ఎమ్మార్పీఎస్ ములుగు మండల నాయకులు పసుల కృష్ణ మాదిగ గోవిందరావు పేట మండల అధ్యక్షులు యనగందుల మొగిలి మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్, నూగూర్ వెంకటపూర్ మండల అధ్యక్షులు వేల్పుల వెంకటేష్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాసం రమేష్ మాదిగ ఉద్యోగుల సమాఖ్య ములుగు జిల్లా నాయకులు వావిలాల చందర్ రావు ఎమ్మార్పీఎస్ కొగిల మల్లికార్జున్ యాసం రమేష్ మాదిగ, తో తదితర నాయకత్వం. పాల్గొని డిల్లీకి పే వెళ్ళినారు ములుగు జిల్లా. సామాజిక న్యాయ కృతజ్ఞతలతో ఏంపల్లి శంకర్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ MSP ములుగు. జిల్లా కార్యదర్శి 9063174975

## ఎక్సలెన్స్ కు ప్రతిరూపం రామోజీరావు

ఈనాడు ఒక యూనివర్సిటీ
పత్రికే ప్రతిపక్షంగా ప్రజావాణిని వినిపించారు
40 ఏళ్ల పరిచయంలో ఏనాడూ చిన్న ఫేవర్ అడగని వ్యక్తి రామోజీ
తెలుగుభాషకు చేసిన సేవలు చిరస్మరణీయం
రామోజీ స్ఫూర్తితో తెలుగుభాషను సంరక్షిస్తా
రామోజీ ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు




**హైదరాబాద్, నివాస్ న్యూస్ నవంబర్ 17**

తెలుగుజాతి గర్వించే రామోజీరావు స్ఫూర్తితో తెలుగు భాషను సంరక్షిస్తానని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. రామోజీ మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన నిర్మించిన వ్యవస్థలు శాశ్వతంగా ఉంటాయన్నారు. రామోజీ జయంతి సందర్భంగా ఆ అక్షరయోధుడికి ఘన నివాళులర్పిస్తున్నానని అన్నారు. రామోజీ రావు పేరిట ఏర్పాటు చేసిన రామోజీ ఎక్స్ లెన్స్ జాతీయ అవార్డుల ప్రదాన కార్యక్రమం హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రామోజీ ఎక్స్ లెన్స్ అవార్డుల ప్రదాన కార్యక్రమం నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఎక్స్ లెన్స్ కి ప్రతిరూపం రామోజీరావు. సాధారణమైన వ్యక్తి అసాధారణమైన శక్తిగా తయారయ్యారు. నమ్మిన సిద్ధాంతం కోసం ఆయన దేన్నయినా వదులుకున్నారు. రామోజీతో నాది 40 ఏళ్ల అనుబంధం. ఆయన దగ్గర ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఆయన జీవితంలో ఏ వ్యక్తిని చిన్న ఫేవర్ అడగిన సందర్భం లేదు. జనహితం కోసం ఏ పార్టీ నాయకులతోనైనా నిర్మొహమాటంగా మాట్లాడేవారు. నిఖార్సయిన జర్నలిజంతో తెలుగుభాషకు ఆయన చేసిన చేవలు చిరస్మరణీయం. ఎక్కడబి అవినీతి , అన్యాయం జరిగినా తన కలంతో ప్రజల పక్షాన బలంగా పోరాడారు. ప్రతిపక్షాలు లేనప్పుడు ప్రజల తరపున పనిచేసిన ఏకైక వ్యక్తి రామోజీరావు. ప్రతిపక్షం బలహీనంగా ఉంటే తానే అపోజిషన్ గా పనిచేస్తానని చెబుతుండేవారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

ఉన్నత విలువలకు నిదర్శనం ఈనాడు

ఐదు దశాబ్దాలుగా విశేష ప్రజాదరణతో ఈనాడు నడుస్తోందంటే సాధారణ విషయం కాదు. ఈనాడును ఉన్నతమైన విలువలతో రామోజీ రావు స్థాపించారు. సాధారణ వ్యక్తులకు మెరుగైన శిక్షణ ఇచ్చి జర్నలిస్టులుగా తీర్చిదిద్దారు. . మిగిలిన పత్రికల్లో పనిచేసే సిబ్బందికి ఈనాడులో చేసే వారికి తేడా ఉంటుంది. రామోజీ లాంటి వారు పదిమంది ఉంటే సమాజాన్ని మార్చడం సాధ్యమే. ఎంత ఒత్తిడి వచ్చినా విలువల విషయంలో రాజీ పడలేదు. ప్రజాహితం కోసం ప్రభుత్వాలతో పోరాడి మనుగడ సాధించారు. ఆయన నెలకొల్పిన జర్నలిజం స్కూల్లో చదువుకున్న వారు దేశ వ్యాప్తంగా అనేక పత్రికల్లో రాణించారు. 50 ఏళ్ల తర్వాత ఏం చేయాలో ఆయన ఇవాళే ఆలోచిస్తారు. ఆయన దూరదృష్టికి నిదర్శనం రామోజీ ఫిల్మ్ సిటీ. 2 వేల ఎకరాల్లో ఫిల్మ్ సిటీని అత్యద్భుతంగా నిర్మించడం గొప్ప విషయమని సీఎం అన్నారు.

తెలుగుభాషకు రామోజీ ఎనలేని సేవలు

తెలుగు భాషాభివృద్ధికి రామోజీరావు ఎంతో సేవ చేశారు. కొత్త ఇంగ్లీషు పదాలకు ప్రత్యామ్నాయంగా ఆయన ఎన్నో తెలుగు పదాలను సృష్టించారు. రామోజీ స్ఫూర్తితో తెలుగుభాషను పరిరక్షించేందుకు నా వంతు కృషి చేస్తాను. జర్నలిజం, గ్రామీణాభివృద్ధి, సేవారంగం, కళలు, సంస్కృతి, యువ ఐకాన్, సైన్స్ అండ్ టెక్నాలజీ, మహిళా సాధికారతలో సేవలందించిన విశిష్ట వ్యక్తులకు రామోజీ ఎక్స్ లెన్స్ అవార్డులు ఇవ్వడం స్ఫూర్తిదాయకం. ఈ రామోజీ అవార్డు భవిష్యత్తులో జ్ఞానపీఠ్, పులిట్జర్ స్థాయికి చేరుకుంటుందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

## తెరుచుకున్న శబరిమల ఆలయం ...41రోజుల పాటు మండల పూజ

### ప్రధాన అర్చకుడు కందరారు మహేశ్ సమక్షంలో తెరిచుకున్న శబరిమల ఆలయ తలుపులు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 17**

శబరిమల అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్. మండల-మకరవిళక్కు సీజన్లో భాగంగా అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకుంది. సాయంత్రం 5 గంటలకు ప్రధాన అర్చకుడు కందరారు మహేశ్ సమక్షంలో ఆలయ తలుపులను తెరిచారు. ఈ క్రమంలో భక్తుల భద్రత, సౌకర్యాల కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

సోమవారం నుంచి భక్తులకు అనుమతి..

ఆదివారం సాయంత్రం ప్రారంభ పూజను ఆలయ ప్రధాన పూజారి అరుణ్ కుమార్ నంబూద్రి నిర్వహించారు. ఆచారబద్ధంగా పూజ ప్రారంభమైన తర్వాత శ్రీకోవిల్ (గర్భగుడి) నుంచి తీసుకువచ్చిన జ్వాలను ఉపయోగించి పవిత్రమైన 18 మెట్లు వద్ద అధి (పవిత్ర మంట)ను వెలిగిస్తారు. సుమారు 6.30 గంటలకు ప్రధాన పూజారి ఆలయంలో అభిషేక కార్యక్రమం జరిగింది. ఆదివారమే ఆలయాన్ని తెరిచినప్పటికీ వృశ్చిక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు అధికారిక ఆచారాలు, కొత్త పూజారులు తలుపులు తెరవడంతో తీర్థయాత్ర సీజన్ మొదలవుతుంది. ఆ రోజు నుంచి భక్తులను అయ్యప్ప దర్శనం కోసం అనుమతిస్తారు.

41రోజుల పాటు జరిగే మండల పూజ డిసెంబర్ 27న ముగుస్తుంది. అదే




రోజు రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసేస్తారు. మళ్లీ డిసెంబర్ 30న మకరవిలక్కు కోసం ఆలయాన్ని తెరుస్తారు. 2026 జనవరి 14న మకర జ్యోతి దర్శనం ఉంటుంది. అదే నెల 20న ఆలయాన్ని మూసివేస్తారు.

# విరుగుడు లేని విషం ఆముదం గింజలతో ఉగ్రవాదుల కొత్త వ్యూహం.దేశంలో విధ్వంసానికి ప్లాన్!

**ఆముదం గింజల నుంచి ప్రాణాంతకమైన రెసిన్ విషం తయారీ**
**రెండు ఉప్పు రవ్వలంత పరిమాణంతోనే మనిషిని చంపగలదు**
**ఈ విషానికి ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి విరుగుడు లేదు**
**శరీరంలోకి వెళ్తే 36 నుంచి 72 గంటల్లో మరణం**



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 17

ఆముదం గింజలు ఆన్‌లైన్‌లోనూ సులభంగా దొరకడంపై ఆందోళన దేశంలో విధ్వంసం సృష్టించేందుకు ఉగ్రవాదులు కొత్త, అత్యంత ప్రమాదకరమైన మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. కేవలం రెండు ఉప్పు రవ్వలంత పరిమాణంతో మనిషి ప్రాణాలను తీయగల 'రెసిన్' అనే విషాన్ని ఆయుధంగా వాడేందుకు కుట్ర పన్నుతున్నారు. ఈ విషానికి ప్రపంచంలో ఎక్కడా విరుగుడు లేకపోవడం ఆందోళనను రెట్టింపు చేస్తోంది. ఇటీవల గుజరాత్ ఉగ్రవాద నిరోధక విభాగం (ఏటీఎస్) అరెస్ట్ చేసిన హైదరాబాద్‌కు చెందిన వైద్యుడు మొహియుద్దీన్, రెసిన్ తయారుచేసే పనిలో ఉన్నట్లు తేలడంతో నిఘా వర్గాలు ఉలిక్కిపడ్డాయి.

సులభంగా లభ్యం

సాధారణంగా లభించే ఆముదం గింజల నుంచి రెసిన్‌ను తయారుచేస్తారు. గింజలను గుజ్జుగా మార్చి, ఒక ప్రత్యేక విధానంలో ఈ విషాన్ని సంగ్రహిస్తారు. మొహియుద్దీన్ వద్ద 4 కిలోల ఆముదం గుజ్జును పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో ఈ కుట్ర బయటపడింది. మన దేశంలో ఆముదం గింజలు చాలా సులభంగా లభిస్తాయి. ఆన్‌లైన్‌లో కూడా ఎలాంటి ఆంక్షలు లేకుండా అమ్ముతుండటం ఇప్పుడు పెను ముప్పుగా మారింది. రెసిన్ పొడి, ద్రవం లేదా పొగమంచు రూపంలోకి మార్చి ఆహారం, నీటిలో కలపడం ద్వారా లేదా ఇంజెక్షన్ రూపంలో ప్రయోగించే వీలుంది.

ఎలా పనిచేస్తుంది?

వైద్య నిపుణుల ప్రకారం రెసిన్ శరీరంలోకి ప్రవేశించాక కణాలకు ప్రోటీన్ అందకుండా అడ్డుకుంటుంది. దీంతో శరీరంలోని అవయవాలు ఒక్కొక్కటిగా విఫలమై 36 నుంచి 72 గంటల్లో బాధితుడు మరణిస్తాడు. దీనికి ఎలాంటి విరుగుడు లేదని, లక్షణాల ఆధారంగా కేవలం సహాయక చికిత్స మాత్రమే అందించగలమని ఒక వైద్యుడు తెలిపారు. గతంలో బల్గేరియా తిరుగుబాటు నేత జార్జి మార్కోవ్ హత్య, అమెరికా అధ్యక్షుడికి వచ్చిన పార్శిల్‌లోనూ రెసిన్‌ను గుర్తించారు. ఇప్పుడు మన దేశంలో ఉగ్రవాదులు దీనిపై దృష్టి సారించడం భద్రతా సంస్థలకు కొత్త సవాలుగా మారింది.

# పత్తి రైతుపై మరో పిడుగు కేంద్రం రూల్స్కు నిరసనగా ఇవాళ్టి నుంచి (నవంబర్ 17) జిన్నింగ్ మిల్లుల బంద్

**తేమ సమస్య నుంచి బయటపడుతున్న టైమ్లో పరిస్థితి మళ్లీ మొదటికి**
**తేమ తగ్గి పత్తి అమ్ముకుందామంటే ఇదేం గోస అంటూ రైతుల ఆవేదన**
**25 లక్షల టన్నుల్లో సీసీఐ కొన్నది 1.20 లక్షల టన్నులే..**
**సీసీఐ, జిన్నింగ్ మిల్లులు, దళారుల కారణంగా నిండా మునుగుతున్న రైతులు**

హైదరాబాద్ నివాస్ న్యూస్




నవంబర్ 17 హైదరాబాద్ : వర్షాలతో పత్తిపంట దెబ్బతిని ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుపై మరో పిడుగుపడింది. పత్తి కొనుగోళ్లపై కేంద్రం తీరుకు నిరసనగా సోమవారం నుంచి జిన్నింగ్ మిల్లులు బంద్ ప్రకటించాయి. పత్తి కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) అవలంబిస్తున్న కొత్త నిబంధనలపై జిన్నింగ్ మిల్లర్లు ఆందోళన చేపట్టాయి.

జిన్నింగ్ మిల్లులను ఎల్–1, ఎల్–2 కేటగిరీలలో అలాట్‌మెంట్, యాప్ రిజిస్ట్రేషన్, ఎకరానికి కేవలం 7 క్వింటాళ్లే కొంటామనే నిబంధనలు తీసుకువచ్చి పరేషాన్ చేస్తున్న సీసీఐ తీరుపై తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మండిపడుతున్నది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోళ్లను నిలివేస్తున్నట్లు అసోసియేషన్ ప్రకటించింది. ఎల్–1, ఎల్–2 కేటగిరీలను ఎత్తివేయాలని, యాప్ రిజిస్ట్రేషన్ వంటి ఇబ్బందికర నిబంధనలను సడలించాలని జిన్నింగ్ మిల్లుల సంఘం డిమాండ్ చేస్తున్నది.

మొంథా తుఫాన్, అకాల వర్షాలు లాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులతో పత్తి రైతులు ఇప్పటికే బాగా నష్టపోగా, ఇప్పుడు కేంద్రం నిబంధనల పేరుతో జిన్నింగ్ మిల్లర్లను, రైతులను ఇబ్బందులకు గురిచేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్లో 45.85 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైంది. కాగా, 27 లక్షల టన్నుల పత్తి పంట దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తున్నది. కాగా, ఇప్పటి వరకు సీసీఐ రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ల ద్వారా కేవలం 67వేల మంది రైతుల నుంచి 1.18 లక్షల టన్నుల పత్తి మాత్రమే కొనుగోలు చేసింది. తాజాగా వాతావరణం మారి పత్తి కొనుగోళ్లు ఊపందుకునే టైంలో మిల్లర్లు సమ్మె చేపట్టి పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తామని ప్రకటించడంతో రైతులకు ఇబ్బందిగా మారింది.

పరిస్థితి మళ్లీ మొదటికి

మొన్నటి వర్షాలకు పత్తి చేన్లు ఆగమై భారీగా రైతులు నష్టపోయారు. 1,51,707 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ ప్రాథమిక నివేదికలో తేల్చింది. వరంగల్, హన్మకొండ, జనగాం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, నల్గొండ, నాగర్కర్నూల్, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాల్లో భారీగా పంట నష్టం జరిగినట్లు గుర్తించారు. అంతేగాకుండా వర్షాలతో పత్తి తడిసి తేమశాతం భారీగా పెరిగింది. ఇన్నాండ్లు వాతావరణం చల్లబడి ఉండడంతో 25శాతం వరకు తేమ ఉండేది. తాజాగా వానలు తగ్గ ఎండలు పెరుగుతున్న సందర్భంలో తేమ సమస్య నుంచి బయటపడుతున్న తరుణంలో కాటన్ అసోసియేషన్ బంద్ ప్రకటించడంతో రైతుల పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చినట్లయింది. తీరా పత్తి అమ్ముకుందా మనుకుంటున్న టైంలో మళ్లీ ఇదేం ఇబ్బందులంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోజుకో నిబంధనతో నిండా మునుగుతున్న పత్తి రైతులు

ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తామని సీసీఐ ప్రకటించింది. గత సీజన్‌లో ఎకరాకు 12 క్వింటాళ్లు కొనుగోలు చేసి.. ఈసారి 5 క్వింటాళ్లు తగ్గించడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పైగా.. పత్తిలో తేమ 8 నుంచి 12 శాతం కంటే ఎక్కువ ఉంటే కొనమని సీసీఐ స్పష్టం చేయడం.. రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టింది. అలాగే, సీసీఐ కొత్తగా ప్రవేశపెట్టిన 'కపాస్ కిసాన్ యాప్' లో రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్ తప్పనిసరి చేశారు. కానీ, గ్రామీణ రైతుల్లో చాలామందికి స్మార్ట్ ఫోన్లు లేవు.

అందువల్ల యాప్‌లో నమోదు చేయలేకపోతున్నారు. మరో వైపు కేంద్రం దిగుమతి సుంకాలు సడలించడంతో బహిరంగ మార్కెట్లో పత్తి ధర భారీగా పడిపోగా.. ఇప్పుడు సీసీఐ కొత్త నిబంధనలతో రైతులు పూర్తిగా చిక్కుముడిలో పడ్డారు. దీనికితోడు సీసీఐ నిబంధనలకు వ్యతిరేకంగా కాటన్ జిన్నింగ్ మిల్లులు బంద్ చేపట్టడంతో రైతులు మరింత నష్టపోతున్నారు. ఒకవైపు సీసీఐ అధికారుల నిర్ణయాలు, మరోవైపు జిన్నింగ్ మిల్లులు బంద్, దీనికితోడు బహిరంగ మార్కెట్లో దళారులు కలిసి పత్తి రైతులను నిండా ముంచుతున్నరు.

అన్ని మిల్లులు నడవాల్సిందే

జిన్నింగ్ మిల్లులన్ని నడవాల్సిందే. ఎల్–1, ఎల్–2 విధానాలు ఎత్తేయాలి. ఈ విధానాలు పూర్తిగా అన్యాయం. ఈ తీరు ఇలాగే కొనసాగితే జిన్నింగ్ పరిశ్రమ మూతపడే ప్రమాదం ఉంది. సమస్యల గురించి ఎన్నిసార్లు చెప్పినా, లెటర్లు రాసినా సీసీఐ పెడచెవిన పెట్టింది. అందుకే మిల్లులు బంద్ చేయక తప్పడం లేదు. – బొమ్మినేని రవీందర్ రెడ్డి, కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు

# రోజుకు మినిమమ్ రూ. 3 నుంచి 5 లక్షలుసబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో అవినీతి దందాఏసీబీ దాడుల్లో వెలుగులోకి

**డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ వ్యక్తుల కనుసన్నల్లోనే పనులు**
**ఒక్కరోజు తనిఖీలతోనే రిజిస్ట్రార్ ఆఫీసుల సిబ్బంది బెంబేలు**
**ఏసీబీ దాడులు కొనసాగితే మూకుమ్మడిగా సెలవులో వెళ్తామని హెచ్చరికలు**

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 17




హైదరాబాద్ : స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అక్రమార్కులు ఏకంగా ఒక వ్యవస్థీకృత నెట్‌వర్క్‌ను సృష్టించి రూ.కోట్లు కొల్లగొడుతున్నారని ఏసీబీ దాడుల్లో వెల్లడైంది. రాష్ట్రవ్యాప్తంగా పలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో కేవలం కొన్ని గంటల పాటు జరిగిన తనిఖీల్లోనే అధికారుల అక్రమ సంపాదన చూసి ఏసీబీ అధికారులు సైతం విస్తుపోయినట్టు తెలుస్తున్నది. కొన్ని కీలక ప్రాంతాల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లోని సిబ్బంది స్థానిక రాజకీయ నాయకులు, దళారులు, డాక్యుమెంట్ రైటర్లతో కలిసి రోజుకు కనీసం రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు అక్రమంగా ఆర్జిస్తున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు.

భూముల రిజిస్ట్రేషన్, మార్కెట్ విలువ నిర్ధారణ వంటి అత్యవసర పనులకు కూడా సాధారణ ఫీజు కంటే అదనంగా పెద్ద మొత్తంలో ముడుపులు సమర్పించుకోవాల్సి వస్తోందని తేల్చారు. ఈ దందా అంతా కూడా కార్యాలయ సిబ్బంది, ప్రైవేట్ వ్యక్తులు, డాక్యుమెంట్ రైటర్ల కనుసన్నల్లోనే అత్యంత పకడ్బందీగా సాగుతోందని తెలుస్తున్నది. ఆఫీసు బయట కూర్చునే కొందరు ప్రైవేట్ వ్యక్తులే లోపల జరిగే ప్రతి లావాదేవీని, రేటును శాసిస్తున్న పరిస్థితి నెలకొందని చెప్తున్నారు.

లంచం డబ్బులు ఎక్కడా రికార్డుల్లో కనిపించకుండా, కేవలం కోడ్ భాషలో వ్యవహారాలు నడుపుతూ, లంచం మొత్తం సేకరించిన తర్వాతే పత్రాలు ముందుకు కదిలేలా వారు తమదైన వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని తనిఖీల్లో తేలింది. దీంతో ఆఫీస్ సిబ్బంది, రిజిస్ట్రేషన్తో సంబంధం ఉన్న వ్యక్తులు కాకుండా ఇతరులను రిజిస్ట్రార్ ఆఫీసుల్లోకి రాకుండా నియంత్రించాలని ప్రభుత్వం భావిస్తున్నది.

ఏరియాను బట్టి మారుతున్న లంచాల రేటు..

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉన్న ప్రాంతాన్ని బట్టి ఈ లంచాల రేటు కూడా మారుతోందని తెలుస్తోంది. నగరాలు, శివారు ప్రాంతాల్లో ఉన్న విలువైన భూముల రిజిస్ట్రేషన్లలో దోపిడీ మరింత అధికంగా ఉందని చెప్తున్నారు. కొన్నిచోట్ల ఎలాంటి లిటిగేషన్ లేని సాధారణ రిజిస్ట్రేషన్‌కు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు లంచంగా తీసుకుంటున్నారని.. మరికొన్నిచోట్ల ఈ మొత్తం రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు కూడా చేరిందని పేర్కొంటున్నారు. అంటే, ఒక సామాన్య మధ్యతరగతి వ్యక్తి తన జీవితంలో అతి ముఖ్యమైన ఆస్తిని రిజిస్టర్ చేసుకోవాలంటే, చట్టబద్ధమైన ఫీజుతో పాటు అదనంగా వేల రూపాయలు అక్రమార్కులకు ముట్టజెప్పాల్సిన దుస్థితి ఉందన్న ఆరోపణలు ఉన్నాయి.

ఏదైనా భూమికి చిన్నపాటి లిటిగేషన్ (వివాదం) ఉన్నా, లేదా నిబంధనల విషయంలో కొంత సడలింపు అవసరమైన పనులు చేయించుకోవాలన్నా పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని.. అలాంటి కేసుల్లో లంచం మొత్తం వేలల్లో కాకుండా ఏకంగా లక్షల రూపాయల్లో ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు. అధిక మొత్తంలో లంచం తీసుకుని చట్టాన్ని, నిబంధనలను సైతం పక్కన పెట్టి రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా రాజకీయ అండదండలు ఉన్న కొందరు డాక్యుమెంట్ రైటర్లు, దళారులు ఈ లంచాల దందాను నడిపిస్తూ, వసూలు చేసిన మొత్తాన్ని అధికారులు, సిబ్బందికి పంచుతున్నట్లు తెలుస్తోంది.

అంతా బయట వ్యక్తులు.. డాక్యుమెంట్ రైటర్లతోనే

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది తమ సొంత కార్యకలాపాలు నిర్వహించడం కంటే, ఈ డాక్యుమెంట్ రైటర్లు, ప్రైవేట్ దళారుల మాటే శిరోధార్యంగా పనిచేయడం ఏసీబీ దాడుల్లో గుర్తించింది. రిజిస్ట్రేషన్ పత్రాలను తయారు చేయడం నుంచి, ఆ పత్రాలను సబ్ రిజిస్ట్రార్ వద్దకు తీసుకెళ్లి సంతకాలు చేయించడం వరకు ప్రతి దశలోనూ ఈ ప్రైవేట్ వ్యక్తులే కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఒక డాక్యుమెంట్ రైటర్ ఏకంగా తన రోజువారీ సంపాదన లక్షల్లో ఉందని, ఇందులో అధికారులకు ఇచ్చే వాటాయే అధికమని స్వయంగా ఒప్పుకున్నట్లు ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి.

ఇది కేవలం ఒక కార్యాలయం పరిస్థితి మాత్రమే కాదని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ల శాఖలో ఇదే తరహా వ్యవస్థ పాతుకుపోయిందని తాజా దాడుల ద్వారా స్పష్టమైంది. అయితే, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో, సబ్ రిజిస్ట్రార్ ఇండ్లలో ఏసీబీ దాడులు, తనిఖీలు ఇలాగే కొనసాగితే విధులకు హాజరుకాకుండా మూకుమ్మడిగా సెలవుపై వెళ్తామని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల ఉద్యోగులు, సిబ్బంది ఏకంగా ప్రభుత్వానికే హెచ్చరికలు చేస్తుండటం గమనించదగ్గ విషయం. అన్నీ సక్రమంగా ఉన్నా ఇచ్చుకోవాల్సిందే..

అన్నీ సక్రమంగా ఉన్నా ఇచ్చుకోవాల్సిందే..

చట్టబద్ధంగా, ఎలాంటి వివాదాలు లేకుండా ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నా.. లంచం ఇవ్వనిదే అడుగు ముందుకు పడని పరిస్థితి రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నెలకొందని చెప్తున్నారు. భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన డాక్యుమెంట్లు అన్నీ సరిగ్గా ఉన్నా, భూమికి ఎలాంటి లిటిగేషన్ లేకపోయినా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ముందుగానే లంచం రేటు ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నారని తెలుస్తున్నది. రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు వచ్చిన వారు దీని గురించి డాక్యుమెంట్ రైటర్లను అడిగితే, "అన్నీ సరిగ్గా ఉన్నాయి కదా? అని అనుకోవడానికి లేదు.

అన్ని పత్రాలు ఉన్నా, ప్రతి రిజిస్ట్రేషన్‌కు కొంత మొత్తం ఇచ్చుకోవాల్సిందే" అనే సమాధానం వస్తోందని అంటున్నారు. ఈ 'కప్పం' కట్టకపోతే ఫైలు ముందుకు కదలదని, చిన్న చిన్న అభ్యంతరాలు పెట్టి రిజిస్ట్రేషన్‌ను రోజుల తరబడి నిలిపివేసే ప్రమాదం ఉందని వారు ముందే హెచ్చరిస్తున్నారని.. పద్ధతి ప్రకారం అంతా ముందే చెప్పి, లంచాన్ని వసూలు చేసి, ఆ తర్వాతే పని మొదలుపెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న చిన్నారికి యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య ఆర్థిక సాయం



ములుగు జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 17 కన్నాయిగూడెం మండల కేంద్రంలో గుర్రేవుల గ్రామానికి చెందిన పరికి శైలజ–నర్సింగ రావు కుమార్తె వయస్సు (3) గత ఐదు రోజులుగా డెంగ్యూ టైఫాయిడ్ జ్వరంతో రక్త కణాలు తగ్గి హనుమకొండలోని అమృత పిల్లల హాస్పటల్లో చికిత్స పొందుతున్నటువంటి చిన్నారికి కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి. అప్సర్ పాషా మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేసిన సమాచారంతో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య గారు స్పందించి ఆ చిన్నారికి చికిత్స నిమిత్తం కొరకు కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది

# పార్టీ పిరాయింపుల బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 17

3 నెలల గడువు ముగిసిన నేపథ్యంలో కోర్టు ధిక్కరణ కింద స్పీకర్ పై పిటిషన్ దాఖలు చేసిన కేటీఆర్ గడువు పొడిగించాలని స్పీకర్ కార్యాలయం మరో పిటిషన్ దాఖలు. రెండు పిటిషన్లు కలిపి విచారణ చేయనున్న సిజెఐ ధర్మాసనం పార్టీ మారిన బీజేపీ ఎమ్మెల్యే ముకుల్ రాయ్ పై ఇటీవలే అనర్హత వేటు వేసిన కలకత్తా హైకోర్టు ఈ 10మందికి కూడా ముకుల్ రాయ్ తీర్పు వర్తిస్తుందని అంటున్న న్యాయ నిపుణులు ఈనెల 24న సీజేఐ గవాయ్ పదవీ విరమణ సీజీఐ గవాయ్ః పదవీ విరమణ నేపథ్యంలో తీర్పుపై ఫిరాయింపు ఎమ్మెల్యేలలో తీవ్ర ఉత్కంఠ గతంలో కూడా ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వేటు విషయంలో స్పీకర్ కార్యాలయంను మందలించిన సీజేఐ.




# 'అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్' నిధుల విడుదలపై మంత్రి అచ్చెన్న సమీక్ష.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 17

ఈ నెల 19న 'అన్నదాత – సుఖీభవ' రెండో విడత నిధుల విడుదలకు సన్నద్ధం.లి రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. రాష్ట్ర వాటా కింద రూ.5 వేలు, కేంద్రం వాటా కింద రూ.2 వేలు జమ. కడప జిల్లా కమలాపురంలో నిధులు విడుదల చేయనున్న సీఎం చంద్రబాబు. 'అన్నదాత – సుఖీభవ' కింద రెండో విడతలో 46 లక్షల మంది రైతులకు లబ్ధి.